

ఆశించిన అదృష్టం

ప్రభ

అదృష్టం కొందర్ని వెదుక్కుంటూ వస్తే, కొందరు అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్తారు, ఈ కోవలోనే చేరుతుంది మాలతి గాథ.

మాలతి ఓ మధ్యతరగతి కుటుంబంలో పదిమంది సంతానంలో కడగొట్టు పిల్లగా పుట్టింది. ఏటా బాలింత, చూలింతగా వుంటూ వచ్చిన గృహిణి ఖాయలారోగికింద దిగజారిపోతే కాస్త ఎదిగి వచ్చిన ఆడపిల్లలే కుటుంబ సంరక్షణ చేస్తుండేవారు. ఏటా పురిటికర్చు, మరోకర్చు తగిలి ఆడంబరంగా వాటిని నిర్వర్తిస్తూ బంధువులు పదిమందితోనూ సెహబాస్ అనే పొగడ్తలూ వింటూ ఉప్పొంగిపోయే యజమాని తల విండుగా అప్పులు పేరుకుపోయేసరికి పొంగు తగ్గి అప్పులవాళ్ల చేతుల్లోంచి ఇవతల పడేసరికి స్థిరాస్థి చాలా కరిగిపోయింది. ఇల్లు అయ్యవారి నట్టిల్లులా మిగిలిపోయింది. మొదటినుంచి కష్టపడి ఎరుగని మొగపిల్లలు సంపాదన తమ ధ్యేయం కాదనే దురభిప్రాయంతో అందినంతవరకు చిక్కించుకుని ఊరి మీద పడి జల్సా చేస్తుండేవారు.

ముందు జాగ్రత్త చూసుకోకుండా సంసారాన్ని గుల్ల చేసుకున్నందుకు ఆ తర్వాత చింతిస్తూ, కష్టార్జితంతో కుటుంబ పోషణ చేస్తూ బరువెక్కిన సంసారభారాన్ని గానుగెద్దులా ఈడ్చుకొస్తున్నాడు తండ్రి. అతనిబాధ చూడలేక ఆ భారంలో తలో కొంత పంచుకోవాలనే సదుద్దేశంతో అతని తోబుట్టువులు, తమ్ముళ్లు, ఆడపిల్లల్ని మగపిల్లల్ని కోడళ్లరూపంగా అల్లుళ్లరూపంగా చేసుకుని అతని బాధని చాలావరకు తగ్గించేసారు. మాలతి, మరో ఆడపిల్ల, ఒక మగపిల్లవాడు ఇంకా చిన్నవాళ్లు అయినందువల్ల వాళ్లుమాత్రం తల్లితండ్రిదగ్గరే వుండిపోయారు.

పట్టుమని అయిదేళ్లన్నా లేని మాలతి ఆశలుమాత్రం ఆకాశాన్ని అంటుతుండేవి. తనకి మంచిబట్టలు లేవని గునిసేది. 'మెడలోకి ఒక్క గొలుసన్నా లేకపోతే ఎలా, రాధా, జయ, లీల వాళ్లుచూడు ఎన్నేసి నగలు పెట్టుకుంటారో నాకైతే ఒక్కటే లేదు' అని పేచీ పెట్టేది. మాలతికంటె పెద్దపిల్లకి తమ కుటుంబ విషయాలు తెలుసు. పరిస్థితుల్ని అర్థంచేసుకోగల తెలివివున్న పిల్ల 'వాళ్లు వున్నవాళ్లు, ఒకటి కాకపోతే పదిరకాల నగలు ధరిస్తారు. మనకెలా వస్తాయి. మనకి డబ్బేది? నాన్న పని చేస్తే ఈ తిండైనా దొరుకు

తున్నది; లేకపోతే తిండికూ్కడా మాడాల్సి వచ్చేది తెలుసా' అని చెల్లెలికి బోధించి ఆ పిల్లమనసు మార్చడానికి ప్రయత్నించేది కాని మాలతి మనసుకి అంత తెలివేది? అందుకే అన్నంలోకి సరియైన కూర లేదని, అది లేదని యిదిలేదని దేనికో దానికి పేచీపెట్టి నానా గొడవ చేసేది. తమ అసమర్ధతకు లోలోపలే కుళ్ళిపోయేవాడు తండ్రి, పిల్లలు అందివచ్చేసరికి ఏమీ మిగల్చలేకపోయానే అని.

తల్లి నయాన్న భయాన్న బోధించేది 'నువ్వు పెద్దదానివయ్యాక బాగా చదువుకుని మంచి మొగుణ్ణి చేసుకుని మెడనిండా ఇన్ని నగలు పెట్టుకుని, పట్టుచీర కట్టుకొని లక్ష్మీదేవిలా తిరుగుతావు కాని, మరి ఇప్పుడు పేచీ పెట్టకూడదమ్మా. ఇప్పుడు పేచీ పెడ్తే ఆతర్వాత దేవుడికి కోపంవచ్చి నీకేమీ యివ్వడు' అనేది. ఆ మాటలకు లొంగిపోయిన మాలతి ఎంతో పొంగిపోతూ 'మరి నాకు చప్పున పెళ్లి చెయ్యవే' అనేది, పెళ్ళికూడా ఒక ఆట వస్తువే అన్నట్లు. ఆ మాట మరిపించడానికి మరిన్ని అబద్ధాలు అందంగా కల్పించి ఊరించేది తల్లి. అదంతా నిజమే అని ఆ రోజుకోసం ఎంతో ఆశగా, ఆత్రుతగా నిరీక్షించసాగిందా పిల్ల.

ఆ వూళ్లో మోతుబరి రైతుల్లో మోతుబరి అయిన నరసయ్యనాయుడి కూతురికి పెళ్లి చాల ఘనంగా ఆడంబరంగా అయ్యింది. పెళ్లి అయిదురోజులూ, విందులు, వినోదాలు, భోగం మేళాలతో సాయంత్రం గానకచేరీలలో. భారీ యెత్తున ఏర్పాటు చేసిన ఊరేగింపులతో ఇటువంటి పెళ్లి ముందు జరిగివుండదు, ఇకముందు జరగదు అనేంత గొప్పగా జరిగింది. ఆ పెళ్లి అయిదురోజులూ, మేజువాణిలదగ్గర, ఊరేగింపుతోనూ హడావిడిగా తిరిగిన మాలతి 'అమ్మా...అమ్మా...నా పెళ్లి కూడా ఇలా చేయవే' అంది తల్లి గడ్డం పట్టుకుని బ్రతిమాలుతూ. తెలిసీ తెలియని ఆ పిల్ల కోర్కెకు, ఆ వయసులోని అత్యాశకు ఓ చెంప విషాదంగా నవ్వుకుంటూ మరో చెంప అసలు నీకు పెళ్లంటూ చేసి చూసి ఆనందించే యోగం మాకుందామ్మా అని నిట్టూరుస్తూ 'అలాగే వమ్మా' అని మాటిచ్చిందామె.

ఆ మాటని యిరుగు పొరుగున వున్న తన స్నేహితురాళ్లందరికీ చెప్పి చెప్పి అలిసిపోయిందా పిల్ల.

కాలం ఎవరికోసమూ ఆగదు. కప్ప దాట్లు వేస్తూ అది జరిగిపోతూనే వుంది. ఋతువులు తమ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే వున్నవి. అయిదేళ్ల మాలతి పన్నెండేళ్ల బాలాకుమారయ్యింది. వికసిస్తూ వికసిస్తూ వున్న మొగ్గలాంటి యవ్వన సౌరభం ఆపిల్లదేహాన్ని వ్యాపిస్తూ వున్నది కొంచెం కొంచెంగా.

ఆ వూళ్లో వున్నది మిడిల్ స్కూలు ఒక్కటే. ఇంకా పైకి చదువుకోవాలనే పిల్లలు, మూడు మైళ్ల దూరంలో వున్న హైస్కూల్లో చదువుకుంటారు. యిరుగు పొరుగు తన ఈడుపిల్లలు ఆ స్కూల్లో చేరిన రోజున తనూ ఆ స్కూలుకి వెళ్తానని మారాం చేసింది. అమ్మో! ఆ స్కూల్లో చదువంటె మాటలా? పుస్తకాలు బోలెడన్ని కావాలి. సరియైన బట్టలుండాలి, అన్నంటికి మించి భోజన సదుపాయాలు బాగా వుండాలి. ఇవన్నీ వుంటేనే ఆ స్కూల్లో కెళ్లి చదవాలి, మనకంత స్తోమతలేదు. అయినా చదివి నువ్వేమి చేస్తావమ్మా ఈ చదివింది చాలులే' ఒక్కమాటతో తేల్చేసారు తల్లీ తండ్రీను.

'తను బాగా చదువుకుంటె మంచి మొగుడొస్తాడు' అనే నమ్మకాన్ని బాగా జీర్ణించేసుకున్న మాలతి తననింకా చదివించకపోతే, నూతిలో దూకుతానన్నది, అన్నం తినకుండా మాడి చస్తానని బెదిరించింది, అయినా ఆ అమ్మాయికోర్కె నెరవేర లేదు. ఇక చేసేదిలేక గుండెరాయి చేసుకున్నదా పిల్ల. కాని ఆశ చావని మనసు. బడికి వుత్సాహంగా వెళ్లే పిల్లలను చూసి బోలెడంత దిగులుపడి పోయేది. చేతిలో ఇన్ని పుస్తకాల దొంతరతో తనుకూడా వాళ్లల్లో ఒక పిల్లగా గెంతుతూ హుషారుగా స్కూలు కెళ్తున్నట్లు రాత్రి కలగని పగలు అది నిజం కాలేదని మహా దుఃఖపడి పోయేది. హైస్కూల్లో చదువుకునే పిల్లలు రోజూ స్కూల్లో జరిగే సంఘటనల్ని వర్ణించి చెప్తుంటె ఆ అదృష్టానికి తను నోచుకోనందుకు బాధగా, కోపంగా, ఉక్రోషపడి పోయేది 'నేనూ చదువుకుంటా, మీకంటె ఎక్కువే' వణికే గొంతుతో పెంకిగా అనేది 'ఎప్పుడు? ముసలిదాని వయ్యాకా!', వెటకారంగా, వ్యంగ్యంగా నవ్వేవాళ్ళు పిల్లలు.

'కాదు, పెళ్లి చేసుకున్నాక చదువుకుంటాను, మునసీబుగారమ్మాయి హేమలాగ' నిశ్చలంగా జవాబిచ్చేది.

ఇద్దరాడపిల్లల పెళ్లి ఒకేసారి చేయాలని ప్రయత్నిస్తున్నాడు తండ్రి. మాలతి ఊహా పథంలో సామాన్యులు ఆనడం లేదు. అందం, చదువు, పెద్దహోదాగల వుద్యోగం, కార్లమీద షికార్లు, మెడనిండా నగలు, పట్టుచీరలు గల జీవితంకోసం అటువంటి జీవితాన్ని అందించే భర్తకోసం అంతరాంతరాలల్లో తహతహలాడిపోతుంటె, బావలు, అన్నయ్యలు తీసుకొచ్చే వరుళ్ళు అతి సామాన్యంగా వున్నవాళ్ల జీవితాలు ఎలా నచ్చుతాయి? ఎంతమందిని తీసుకొచ్చినా నాకు నచ్చలేదు సామ్మని నిక్కచ్చిగా చెప్పేసేది. తల్లి ఇరుగు పొరుగు ఆడవారితో చెప్పించేది 'ఎవరో ఒకర్ని ఒప్పుకోవాలిగాని, అన్నీ వద్దంటూ కూర్చుంటె ఎలా?' అని.

'పెళ్లంటె జీవితకాలం పంట, ఎవరో ఒకర్ని ఒప్పేసుకోవడానికి ఇది ఒక్కరోజులో అయిపోయేదికాదు. ఏం? మీ పిల్లలకిలాగే చేస్తారా? కట్నం యిచ్చుకొనే శక్తి లేకపోయినా తలకిమించిన సంబంధాలను వెతికి ఎందుకు చేస్తున్నారు? మీ పిల్లల్లాగే సుఖపడాలని మంచి మొగుడు రావాలని నాకు మాత్రం ఆశలుండవా?' కాలికి వేస్తే మెడకి, మెడకి వేస్తే కాలికి లంకె వేసే ఆ పిల్ల వితండ వాదానికి అదిరిపోయిన వాళ్లో యిక ఆ పిల్లకి బోధించడం మానివేసేరు.

ఇంటిముందు ఒక పందిరి లేకుండా బ్యాండ్ మేళం లేకుండా, వూరేగడానికి పూలరథం లేకుండా జరిగే పెళ్లి ఓ, పెళ్లేనా అనే తేలికభావం వుంది మాలతిలో.

పెళ్లంటె, అబ్బాయి అమ్మాయి చూసుకోవాలి పరస్పర మనోభావాలు, అభిరుచులు బాహాటంగా వెల్లడించుకోవాలి, అప్పుడు మనసులు కలిసాయనుకుంటె పెళ్ళి అదైనా ఎలా జరగాలి? ఇంటినిండా పెళ్లిజనం, చెవులు హోరెత్తించే మైకు. మధ్య మధ్య మేమూ వున్నాము అని

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. తెలుసుకోవద్దవి: మీ జీవిత సుఖసంతోషాలకు అనేకమందం అన్నం విషయాలు. వెల రూ. 3-50
2. అద్భుత హాస్య కథలు: మీరునవ్వి ఇతరులను నవ్వించటానికి కొన్నివందల వినోదకథలు రు 3-50
3. చేతిపనులు: చిన్నపరిశ్రమలక, సర్దాకి ఎన్నోరకాల సరకులు సులభంగా చేసుకొనే పద్ధతులు. రు 3-50
4. మంత్రశక్తి: మీ కోర్కెలు నెరవేరటానికి వివిధ మంత్రాలు, వాటి సాధన రహస్యాలు. రూ. 3-50
5. జీవితరహస్యాలు: మీ దాంపత్యజీవితాన్ని ఆనందమయం చేసే అనేక కామసూత్రాలు. రు 3-50
6. యువతి: స్త్రీలను గురించి తెలుసుకోవలసిన అనేక అద్భుత కుతూహల విషయాలు. రు 3-50
7. సంతానము కామ సుఖా అనుభవించుచు కూడ గర్భం రాకుండా 60 మార్గాలు. రు 3-50
పోస్టుఖర్చులుచితం. **దేశసేవ, ఏలూరు,** ఆంధ్ర కు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా పంపబడును.

Swastik

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

"బ్లా బ్లా" హాలీవా తో 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరును నెలకు రు. 5/ వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు ఏజంటులు. నేడే వ్రాయండి:
HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7.

ఆశించిన అదృష్టం

జ్ఞాపకం చేసే బ్యాండ్ వాయిద్యాలు, ఆకాశాన్ని అందుకుంటున్నదా అనే భ్రమ కొల్పే వూరేగింపుపూలరథం, వాటితో పెళ్లి చమక్ చమక్‌మంటూ అయ్యిందంటె అప్పుడు ఫలాన మాలతిపెళ్లి ఇంత గొప్పగా అయ్యింది, ఇంత ఖర్చయింది అని నలుగురూ చెప్పుకుంటె అదీ పెళ్లి ముచ్చటంటె' ఇలా వుండేది మాలతి ఆలోచన.

మాలతికంటె పెద్దపిల్లకు సంబంధం కుదిరింది. వరుడికాస్తిపాస్తులు లేవు, వుంటానికి చిన్న యిల్లువుంది. మేస్టరు పని చేస్తున్నాడు. అతనే మాలతికికూడా సంబంధం తీసుకొచ్చాడు. అబ్బాయికొస్తే చదువు లేదు. దున్నుకోవడానికి సరిపడా పొలం వుంది. ఫర్వాలేదు. భుక్తికి లోటులేని సంబంధం అనేలా వుంది. మాలతిని మాస్తూనే 'నేను ఈ పిల్లను తప్పించి మరో పిల్లను చేసుకోను. నాకు కానీ కట్నం అక్కర్లేదు'. అని మాటకూడా యిచ్చేసాడు. 'ఆ అబ్బాయిని అస్సలు పెళ్లాడను' అని పట్టుబట్టుక్కూర్చుంది మాలతి. ఇప్పుడలాగే అంటారు ఆ మూడుముళ్లు పడితే అన్నీ వాటంతటవే సర్దుకుంటాయి. నీ కెందుకు ఆ అబ్బాయికే ఖాయం చెయ్యి. అని పెద్ద తలకాయలు సలహా చెప్పాయి. మాలతి తండ్రికి అదీ పాయింటుగానే కనిపించి ఇద్దరికీ కలిపి ముహూర్తం పెట్టించేసాడు.

సామాన్యులయింట పెళ్లి సామాన్యంగానే జరిగిపోవడం సహజమే. చెల్లెళ్ల పెళ్లినిమిత్తం ఒకరు డబ్బు, మరొకరు, అప్పడాలు, మరొకరు పిండివంట ఖర్చులు తలోటి పంచుకున్నారు. అక్కలు, అన్నలూను. ముహూర్తం రోజుల్లోది గంటల్లో కొచ్చింది. తల్లి తండ్రి, అక్కలు, బావలు, అన్నలు, వదినలు వాళ్ల సంతానంతో యిల్లంతా సందడిగా హడావుడిగా వుంది, ఒక్కమాలతి శూన్యమైన మనసు తప్పించి. నిల్చున్నా కూర్చున్నా మరేంచేస్తున్నా 'ఈ పెళ్లితప్పిపోతే? తప్పించుకునే మార్గమే లేదా? ఎలా...? ఎలా...?' అని తపించిపోతూవున్నది.

ముహూర్తం వేళ 'మాలతి కనిపించడం లేదు' అనే వార్త సన్నగా బయలుదేరి కాస్సేపటికి వూరంతా వ్యాపించిపోయింది. 'ఎక్కడి కెళ్తుంది? సరిగ్గా చూడండి–ఏ స్నేహితురాలింటికైనా వెళ్లిందేమో, లేదా ఎక్కడన్నా పడుకుని ఆదమర్చి నిద్ర పోతున్నదో' కావల్సినవాళ్లు, దగ్గరవాళ్లు—ఇరుగు పొరుగు ఇళ్లు గాలిస్తే—మరికొందరు తోటలు, దొడ్లు, చెరువులు నూతులు వెతికారుకాని, ఎక్కడా ఆ పిల్ల జాడ కనిపించలేదు. కనిపిస్తుంది అనే ఆశా సన్నగిలిపోగానే ఆ తండ్రి సిగ్గుతో, అవమానంతో — దుఃఖంతో— కోపంతో కుప్పగా కూలిపోయాడు. అంతమంది చుట్టాల మధ్య కలిగిన ఈ పరాభవానికి అతనెంతో క్రుంగిపోయాడు.

తన బిడ్డలవల్ల సంతృప్తి, సంతోషం, గర్వం కలగాలని ప్రతి తండ్రి కోరుకుంటాడు. అందుకు విరుద్ధంగా సిగ్గుని— అవమాన అవహేళనలు — దుఃఖం — ఆ బిడ్డలవల్ల కలిగినప్పుడు ఆ తండ్రి పడే ఆవేదన వర్ణనాతీతం. ఆ బాధని ఎవరూ తీర్చలేరు. అందుక్కారణమైన ఆ బిడ్డను తను ఎప్పటికీ క్షమించలేడేమొ.

పీటలమీది పెళ్లి ఆగిపోకుండా పెళ్లికెదిగి వున్న మరో అమ్మాయిని మాలతికి బదులుగా పెళ్లిపీటమీద కూర్చోపెట్టి ఆ తంతు సక్రమంగా కానిచ్చేశారు— అంతా పూనుకుని. ఆ కాస్సేపు నవ్వు నటించినా ఆ తర్వాత ఆ తండ్రి కోలుకోనే లేదు. ఎవరు తనెదురుగా నవ్వినా తన్ను చూసే నవ్వారని, తన కూతురు చేసిన పనికి తన్ని ఏవగించుకుంటున్నారు అనే ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్సులో బాధపడి పోయేవాడు. ఆ దిగులే అతన్ని మంచంమీదకి చేర్చింది.

కొన్ని నెలలు గడిచి పోయాయి. ఆ యింట్లోవాళ్లూ ఆ వూరివాళ్లు అంతా క్రమేపీ మాలతి సంగతే మర్చి పోయారు. అసలు ఆ వూళ్లో మాలతి అనే పిల్లే లేదు అన్నంత మరుపులో కొచ్చేసారు.

ఏదైనా అంతే! మొదట్లో వున్న ఆసక్తి కాలం గడిచే కొలది తగ్గుతూ వస్తుంది. అది కాల ప్రభావమూ లేక — మానవసైజమే అంతో! 'మాలతి ఎవరితోనో లేచి పోయిందని, ఫలాని వూళ్లో కనిపించిందని, ప్రక్కనే ఎవరో వున్నారని, పట్టి బజారుసరుక్కులా తయారై పోయిం

తనే చెవులు కొరుక్కున్న వాళ్లే 'పాపం ఆ పిల్ల ఎందులోనో పడి ప్రాణాలు తీసుకుని వుంటుంది. లేకపోతే బ్రతికి వుంటే ఒకసారి కాకపోతే ఒకసారైనా రాదూ? తప్పకుండా చచ్చిపోయి వుంటుంది. ఇష్టం లేని పెళ్లి చేస్తే ఆడపిల్ల ఇంతకన్న ఏం చేయగలదు? రోజులు మారాయి. మారిన కాలంతో పాటు మనుష్యులూ మారాలి. లేకపోతే యిటువంటి అనర్థాలే వస్తాయి. లేచిపోవడాలు—ప్రాణం తీసుకోవడంవంటివి' అని కూడా సానుభూతి చూపెట్టసాగారు లోకులు.

కాని వున్నట్టుండి ఆ వూళ్లో ఒక నాటుబాంబు పేలినంత సంచలనం అకస్మాత్తుగా బైలుదేరింది. అందుక్కారణం ఇన్నాళ్లు చచ్చిపోయింది అని సానుభూతి పొందుతున్న మాలతి బ్రతికివుండడమేగాక తను వలానిచోట సురక్షితంగా వున్నట్లు తెలియపరుస్తూ వాళ్ల అమ్మ నాన్నలకి ఉత్తరం రాయడంవే.

'నేను ఒక అనాథాశ్రమంలో ఆశ్రయం పొందాను, ఇక్కడే నేను కుట్లు అల్లికలు, చదువు నేర్చుకుంటున్నాను. మిమ్మల్నందరినీ చూడాలని మనసు పీకుతున్నది. నేను అక్కడకురాలేను అమ్మా, నీవు బైలుదేరి రండి అంటూ తనచదువు వగైరా అక్కడ మనుష్యులగురించి ఇంత పెద్ద లెటరు రాసుకొచ్చింది మాలతి.

ఆ వుత్తరం చదువుతూనే వళ్లు పట పట కొరుకుతూ తండ్రి 'సిగ్గులేకపోతే సరి చేసిన నిర్వాకం చాలక దాన్ని చూట్టానికి వెళ్లాలట, నాపరువుతీసి నన్ను నవ్వులపాలు చేసింది కాకుండా ఇదొకటూ' అంటూ ఆ ఉత్తరం చించి పోగులుపెట్టాడు.

కాని కన్నప్రాణం గనుక తల్లి 'నా తల్లి అక్కడ ఏంబాధలు పడుతున్నదో ఒక్కసారి వెళ్లిరండి ఎంత బెంగటిల్లిపోయిందో ఎంత చిక్కిపోయిందో' అని ఎంతో ప్రాధేయపడింది, బ్రతిమాలింది, కొడుకుల్ని పిలిపించి చెప్పింది కాని ఆ తండ్రి మనసు కాస్తకూడా కరగలేదు పైగా కొడుకొలు అన్నారు కదా 'లేచిపోయిన దాన్ని ఏ మొహం పెట్టుకు చూసి రమ్మంటావమ్మా, అక్కడకెళ్తే మన బంధువులు ఊరుకుంటారా? అదెప్పుడైతే ఈ గుమ్మం దాటిందో అప్పుడే దానికి మనకి దూరం అయిపోయింది. ఇక దాన్ని మర్చిపోమ్మా' అని. ఆడది, నిస్సహాయురాలు, అయిన ఆ తల్లి కన్న మమకారాన్ని చంపుకోలేక గుండె రాయి చేసుకోలేక లోలోపలే కుళ్లిపోయేది.

మరో రెండేళ్లు గడిచి పోయాయి. ఈమధ్యలో మాలతి తండ్రి చనిపోయాడు. అందరిలోకి ఆఖరివాడు మాలతి చిన్నన్నయ్య సంసార బాధ్యతని భుజాలమీద కెత్తుకున్నాడు.

తను ఏదో పరీక్ష ప్యాసయ్యిందని తనకి చిన్న ఉద్యోగంకూడా దొరికిందని మీరు రమ్మంటె వస్తాను' అని మళ్లీ రాసింది ఉత్తరం మాలతి.

'కడసారపుదాన్ని అప్పుడైనా చూస్తాను రమ్మని రాయరా, దానికి అభిమానం ఎక్కువ మీరు రమ్మనిరాస్తేగాని రాదు' అని పట్టుపట్టింది తల్లి అప్పుడూ ఆమెమాట వినలేదు ఎవరూ 'ఇప్పుడిప్పుడే నలుగురి దృష్టిలోపడి గౌరవాన్ని పొందుతున్నాము అది గుమ్మంలో కొచ్చిదంటె లేచిపోయినదాన్ని యింట్లో పెట్టుకున్నారని నలుగురూ వేలెత్తి చూపిస్తే మనకెంత సిగ్గుచేటో ఆలోచించవమ్మా' అంటూ ఆమె కోర్కెను నొక్కేసారు ఈసారి కూడా.

వీళ్లు సమాధానం యివ్వకపోయినా తనుమాత్రం అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తూనేవుంది మాలతి. ఆ ఉత్తరాల్లో ఎక్కువగా తన ఉద్యోగంగురించి. తనని అందరూ ఎంత గౌరవంగా ఆదరించేది వర్ణించుకొంస్తూ మీరుతప్ప నన్ను అందరూ గౌరవంగా అభిమానంగా బాగానే చూస్తున్నారు' అన్న కబుర్లే వుండేవి.

డాక్టర్ కబుర్లు

రేస్ మోటారుకారు డ్రయివర్ల అర్హతలు

ఇది వైద్యానికి సంబంధించిన విషయమే! రేసులలో కార్లు నడిపేవారి ఆరోగ్యం బాగా ఉండాలి దీనికి కొన్ని అర్హతలని నిర్ణయించారు—

చూపు—రెండు కళ్ళకీ 20/40 చొప్పున 'చూపు శక్తి' ఉండాలి. రంగులు తెలియాలి దూరం అంచనా వెయ్యగలగాలి. 150 మైళ్ల స్పీడుకి ఈ చివరి గుణం చాలా ముఖ్యం.

మనస్సు, నరాలు — చురుకుతనం, అప్రమత్తత, విచక్షణ అవసరం దీనికోసం విద్యుత్ యంత్రాలతో మెదడుని పరిశీలిస్తారు అయితే, ఒక విచిత్రమయిన పరీక్షకూడా ఒకటిఉంది. ఎప్పుడు తమదే తప్పు అనుకునే వారు ఈ రకం సారథ్యానికి పనికిరారుట!

అంగబలం—చేతులలో, జబ్బలలో బలం బాగా ఉండాలి. దానికి కావలసిన వ్యాయామాలు ఎన్నో ఉన్నాయి. కీళ్లు



చక్కగా పని చెయ్యాలి (ఒకే కాలుఉన్న డ్రయివర్లని కొన్ని సమయాలలో స్వీకరిస్తారు!)

హెచ్. ఎల్. హెర్జెన్సోన్
(కాపీరయిటు)

రాలు రావడంలేదు. తల్లి మాలతిమీద బెంగతో పూర్తిగా మంచం పట్టేసింది. 'మాలతీ, అమ్మడూ, ఎక్కడున్నావమ్మా? నీ కోసం ఇంకా పోలేదా తల్లీ ఈ అమ్మ మీద, ఒక్కసారి రావూ, నీ కోసం కలవరించే ఈ కళ్ళకి చల్లదనాన్నివ్వవూ ?' అని కలవరించేది మేల్కొనే.

'వీళ్ళు నిన్ను రానివ్వరమ్మా, వీళ్ళు రాక్షసులు. వాళ్ళకి కావల్సింది గౌరవంగాని, మమతలుకావు, నీవు వస్తే వాళ్ళ కులం పోతుంది వాళ్ళ పిల్లలకు పెళ్ళిళ్ళుకావు, అదీ వీళ్ళ భయం. 'అని గొణుగుతూ తిట్టేది, రెండురోజుల నుంచి ఆ గొణగుడూ పోయింది' ఎవరన్నా దగ్గర కెళ్ళి 'ఎలావుంది ?' అని పలకరిస్తే కళ్ళింత చేసి చూస్తుంది, అంతే.

'ఈవిడపని అయిపోయింది. కాని దేనికోసమో తపిస్తున్నది ఆ ప్రాణి' చూడ వచ్చిన అమ్మలక్కలు గుసగుస లాడే వాళ్ళు. అలా ఆరోజు ఉదయం పదిగంటలయ్యింది. పాతబడిన ఆ యింటిముందు ఒక టాక్సీ దూసుకొచ్చి ఆగింది. ఆ వీధిలో పిల్లా పిచికా అంతా దానిచుట్టూ రయ

కారుతలుపు తీసుకుని ముందు సూటూబూటువాలా ఆ వెనకాల దంతపు బొమ్మలాంటి అమ్మాయి యువతలకొచ్చారు. సూటువాలా టాక్సీ డ్రైవరుకి ఏదో చెప్తున్నాడు. అమ్మాయిమాత్రం చిరునవ్వు చిందులాడే వదనంతో పిల్లగుంపుని చీల్చుకుని చకచక ఆయింటి గుమ్మంలోకి నడిచింది. కారు శబ్దానికి యువతలకొచ్చిన స్త్రీలు ఆశ్చర్య సంభ్రమాలనుంచి తేరుకునే లోపలే ఆ అమ్మాయి ఆ యింటితో తనకెంతో పరిచయం వున్నదానిలా చనువుగా లోపల కెళ్ళిపోయింది.

తల్లి మంచంచుట్టూ విషణ్ణ వదనాలతో కూర్చున్న కొడుకులు, కూతుళ్ళు ఆగంతుకురాల్ని చూస్తూనే తడబడుతూ ఆ మంచాన్నుంచి కాస్త దూరంగా తొలిగారు. ఈ సమయంలోనే అమ్మా అనే ఆర్తనాదంతో ఆ చక్కెర బొమ్మ వచ్చి ఆ రోగిష్టి దేహాన్ని చుట్టేసింది. 'ఎవరూ?' ఆ గొంతుకోసమే తన నిరీక్షణ అన్నట్లు ఎక్కడో గుండె లోతుల్లోంచి వచ్చిన క్షీణ స్వరం, ఆ ఆకారాన్ని గుర్తుపట్టిన దానిలా కళ్ళు రెపరెపలాడిస్తూ 'అమ్మ...డూ... మాలతీ' అంది. ఆనందోద్వేగంతో తబ్బిబ్బు అవుతూ.

'ఎవరూ ! మన మాలతే ? అరే ... గుర్తుపట్టలేక పోయామే, ఆ అబ్బాయెవరూ ? మెళ్ళో నల్లపూసలున్నాయి కూడా. భర్తకాబోలు అబ్బ ఎంత మారిపోయిందీ ? సన్నగా. రివటలా వుండేది. ఇప్పుడు బాగా రంగూ వచ్చింది, వళ్ళు వచ్చింది కాస్త పొడుగు సాగిందికూడా ?' ఎవరికి వాళ్ళు మనసులో అనుకుంటూ సంతోషంతో ఉక్కిరి బిక్కిరై పోతుంటె వాళ్ళకి, ఆ సమయంలో మాలతి లేచిపోయిందని, ఆ అమ్మాయిని యింట్లోకి రానిస్తే నలుగురూ 'ఏమంటారు' అనే భయ సంకోచాలుగాని ఏ కోశానా లేవు. ఎప్పుడో తప్పిపోయిన మనిషి హఠాత్తుగా వాళ్ళ ముందుకొస్తే ఎంత సంతోషంగా, తృప్తిగా వుంటుందో అంతకు వేయి రెట్లధికంగా సంతోషిస్తూ వళ్ళంతాకళ్ళు చేసుకుని స్వయంకృషితో పైకివచ్చిన మాలతిని ఆమెభర్తని అవలోకిస్తూ వుండిపోయారు ఆమె చుట్టూ అంతా...' ●